క్లుప్తంగా

గోల్డ్ మెడల్ సాధించిన బాడీ బిల్డర్‌కు సన్మానం



రాజ్ సంజయ్‌ను సన్మానిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : ఏపీలోని విజయనగరంలో ఇటీవల జరిగిన బాడీ బిల్డింగ్ పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించిన హుజూర్‌నగర్‌లోని సీతారాంనగర్‌కు చెందిన జీవానంద్ రాజ్‌సంజయ్‌ను శుక్రవారం స్థానిక నాయకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సులువ చంద్రశేఖర్, యడ్ల విజయ్, సీతారాంనగర్ కనకదుర్గమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు, వార్డు వాసులు వెంకన్న, ఉపేందర్, శ్రీను, నరసింహారావు, రమేష్, రాము, నిస్సార్, లింగరాజు, రమేష్, జాకీర్, రాజుకుమార్, కొండల్, అశోక్, అజయ్ పాల్గొన్నారు.

చిన్నారులకు బాక్సుల పంపిణీ



చిన్నారులకు బాక్సులు పంపిణీ చేస్తున్న మేకపోతుల గోపి, వినోద దంపతులు

గరిడేపల్లి : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు శుక్రవారం గ్రామానికి చెందిన మేకపోతుల గోపిగౌడ్- వినోద దంపతులు తమ కుమార్తె హద్విత‌గౌడ్ పుట్టినరోజు సందర్భంగా బాక్సులు అందజేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల తేజగౌడ్, అంగన్‌వాడీ టీచర్ ధనమ్మ, అనంతు సదాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గోమాతకు పూజలు



గోమాత పూజలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం సహస్రనామ కుంకుమార్చనను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంగళాశాసనం, కుంకుమార్చనలు, స్వామివార్లకు పంచామృతాభిషేకం, శ్రీగోదాదేవికి ప్రత్యేక పూజలు, అష్టోత్తర శతనామావళి, అలంకరణ, గోపూజ, అనంతరం ఆరగింపు, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్యగౌడ్, ఈఓ ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు ముడుంబై హరీష్‌కుమార్‌చార్యులు, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

దినసరి కూలీల జీతాలు పెంచాలని వినతి

హుజూర్‌నగర్ : రైస్ మిల్లుల్లో పనిచేసే దినసరి కార్మికులకు జీతాలు పెంచాలని టీఎస్‌టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కోరారు. ఈమేరకు శుక్రవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.లక్ష్మీనరసింహారావుకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. దినసరి కూలీలకు రోజుకు రూ.700 ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కోటమ్మ, మంగమ్మ, సుజాత, స్వరూప, మున్ని, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అన్నదానం



అన్నదానంలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

మునగాల : మండల కేంద్రం శివారులోని శ్రీహరిహరసుత అయ్యప్ప ఆలయం ఆవరణలో గల అన్నదాన వితరణ కేంద్రంలో అన్నదానం కొనసాగుతోంది. శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 220 మంది అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానానికి నడిగూడెం మండలం బృందావనపురం గ్రామానికి చెందిన గోవింద్ వెంకటేశ్వర్లు -సరస్వతి దంపతులు సహకరించినట్లు ఆలయ చైర్మన్ తడకమళ్ల శ్రీను గురుస్వామి తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు పెంటకొట్టు సురేష్, కొమ్ము ఈదారావు, ముంత లింగయ్య, తంగెళ్ల సాంబశివరావు, అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

నడిగూడెం : మండలంలో టీడీపీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు ముత్తినేని సైదేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ స్థాయిలో సభ్యత్వ నమోదును ముమ్మరం చేయాలన్నారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పల్లపు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు థామస్, తదితరులు పాల్గొన్నారు.

దారి ధ్వంసం.. రైతన్నకు కష్టం

- వరదలకు కొట్టుకుపోయిన రోడ్డు
- వాహనాల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న రైతులు
- మరమ్మతులు చేపట్టాలని వేడుకోలు



యాతవాకిళ్లలో వరదలకు ధ్వంసమైన పొలాలకు వెళ్లే దారి

మఠంపల్లి : మండలంలోని యాతవాకిళ్లలో రైతులు పొలాలకు వెళ్లే దారి గత నెలలో కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరదలతో నాలుగు చోట్ల ధ్వంసమైంది. ఈ దారి గుండా యాతవాకిళ్లతో పాటు కామంచికుంటతండా, చెన్నాయిపాలెం, భీల్యానాయక్‌తండా గ్రామాలకు చెందిన రైతులు నిత్యం పొలాలకు వెళ్తుంటారు. దారి కొట్టుకుపోవడంతో రాకపోకలు సాగించేందుకు నిత్యం వారు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటివరకు ఎలాగో అలా నెట్టుకొచ్చారు. కానీ ప్రస్తుతం వరి పంట కోతలు ప్రారంభం కానున్నాయి. ధాన్యాన్ని ఇళ్లకు చేర్చేందుకు ఇది ఒక్కటే దారి. దీంతో రైతులు దారి సరిగా లేక ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని గతంలో సంబంధిత అధికారులకు అనేకసార్లు విన్నవించినా అదిగో ఇదిగో అంటూ కాలం వెళ్లదీశారని రైతులు ఆరోపిస్తున్నారు. వరికోతలు ప్రారంభమవుతున్నాయని దారి బాగు చేయకపోతే ట్రాక్టర్లు, వరికోత మిషన్లు, ఎడ్లబండ్లు రాకపోకలు ఎలా సాగిస్తాయని వారు ప్రశ్నిస్తున్నారు. కనీసం తాత్కాలిక మరమ్మతులైనా చేపట్టి రాకపోకలకు వీలు కల్పించాలని కోరుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



నాలుగు గ్రామాల రైతులు పొలాలకు వెళ్లే దారి వరద తాకిడికి పలు చోట్ల కోతకు గురైంది. ఈ విషయాన్ని అనేకసార్లు అధికారులకు చెప్పినా వారు పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం పొలాలు కోత దశకు వచ్చాయి. ఇప్పటికైనా యుద్ధప్రాతిపదికన దారికి మరమ్మతులు చేపట్టి రాకపోకలు సాగేలా చూడాలి.

– దారావత్ సునీతా లాలునాయక్, మాజీ సర్పంచ్, కామంచికుంటతండా

రైతులను దోచుకుంటున్న మిల్లర్లు



మాట్లాడుతున్న పోకల వెంకటేశ్వర్లు

గరిడేపల్లి : రైస్ మిల్లర్లు రోజుకో ధర నిర్ణయిస్తూ రైతులను దోచుకుంటున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు ఆరోపించారు. శుక్రవారం గరిడేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఐ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి రైస్ మిల్లు వద్ద ప్రభుత్వం ఒక అధికారిని నియమించి రైతులకు గిట్టుబాటు ధర అందేలా చూడాలన్నారు. మిల్లర్ల దోపిడీని అరికట్టాలని కోరారు. రైస్ మిల్లుల్లో అమ్మే సన్నరకం ధాన్యానికి కూడా రూ. 500 బోనస్ ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, యడ్ల అంజిరెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, చేవ వెంకన్న, మామిడి శ్రీను, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు పంగ సైదులు, షేక్ మదార్‌సాహెబ్, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు షేక్ హిమాంబీ, రైతు సంఘం నాయకులు పోకల ఆంజనేయులు, షేక్ నబిసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

స్టాంప్స్ కౌంటర్ పని వేళలు పొడిగించాలి

మునగాల : రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్టాంపు కౌంటర్ పని వేళలను ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పొడిగించాలని మునగాలకు చెందిన ప్రముఖ న్యాయవాది మిర్యాల మంగయ్యగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రస్తుతం ఉదయం 11 గంటల నుంచి 3.30 గంటల వరకు పని స్టాంప్ కౌంటర్‌లు ఉంటాయని, కానీ కొద్ది సమయంలో సర్వర్లు పనిచేయకపోవడంతో ఆన్‌లైన్ సేవలు మధ్యలోనే ఆగిపోతున్నాయని, స్టాంపులు అవసరం ఉన్న ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఈమెయిల్ ద్వారా లేఖ పంపినట్లు మంగయ్యగౌడ్ తెలిపారు.

నిరుపేదలకు ఉచిత న్యాయ సేవలందిస్తాం



ర్యాలీలో పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్, న్యాయవాదులు

- జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్

హుజూర్‌నగర్ : భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 39 ప్రకారం నిరుపేదలకు ఉచిత న్యాయ సేవలు అందిస్తామని జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని న్యాయస్థానంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో కక్షిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆర్టికల్ 29 ప్రకారం పౌరులకు సత్వర న్యాయం అందాలన్నారు. న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలు ప్రగాఢ విశ్వాసం కలిగి ఉన్నారని అది తమకు గర్వకారణమని పేర్కొన్నారు. దేశంలోని పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లితే ఆర్టికల్ 226 ప్రకారం ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. రోజురోజుకు దేశవ్యాప్తంగా వివిధ న్యాయస్థానాలలో అధిక సంఖ్యలో కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. అతి స్వల్ప సంఖ్యలో కేసులు పరిష్కరించబడుతుండడంతో న్యాయస్థానాలపై ఒత్తిడి ఏర్పడుతోందని, పెండింగ్ కేసుల భారం రోజురోజుకు పెరిగిపోతుండటం ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్‌ను ఆశ్రయించి ఉచిత సత్వర న్యాయాన్ని పొందాలని ఆయన కక్షిదారులకు సూచించారు. అనంతరం న్యాయవాదులు, పోలీస్, రెవెన్యూ, న్యాయ శాఖ సిబ్బంది, న్యాయ సేవా సంస్థ సభ్యులు, కక్షిదారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, కుక్కడపు బాలకృష్ణ, ఎంఎస్ రాఘవరావు, వీజీకే మూర్తి, సైదులు, నాగార్జున, నరేష్, రామ లక్ష్మారెడ్డి, మీసాల అంజయ్య, నారాయణరెడ్డి, సంధ్య, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ఉదారి యాదగిరి, రమణారెడ్డి, పాలేటి శ్రీనివాసరావు, సైదా హుస్సేన్, ఏజీపీ నట్టే సత్యనారాయణ, ఎస్ఐ ముత్తయ్య, మండల న్యాయ సేవా సంస్థ సిబ్బంది శ్యామ్‌కుమార్, సుశీల, న్యాయశాఖ సిబ్బంది, పారా లీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి



మోతె : ఉర్లుగొండ చెరువులో చేప పిల్లలు వదులుతున్న ఎమ్మెల్యే పద్మావతి



నడిగూడెం : ఆలయ కమిటీ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే, తదితరులు

మోతె : ప్రభుత్వ పథకాలతో మత్స్య సహకార సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నర్సింహాపురం, తుమ్మగూడెం, ఉర్లుగొండ గ్రామాల్లో ఆమె పర్యటించి ప్రభుత్వం నుంచి మంజూరైన చేప పిల్లలను చెరువుల్లో వదిలారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ముప్పాని ఆశ, మాజీ జెడ్పీటీసీ పుల్లారావు, సొసైటీల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

మోతె : మండలంలోని నర్సింహాపురం గ్రామంలో శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే పద్మావతి శంకుస్థాపన చేశారు. అనంతరం గణపతి పూజ, మండపారాధనలో పాల్గొని మాట్లాడారు. గ్రామంలో వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ముప్పాని ఆశ, మాజీ జెడ్పీటీసీ పుల్లారావు, ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మి, ఆలయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

నడిగూడెం మండల అభివృద్ధికి కృషిచేస్తా

నడిగూడెం : నడిగూడెం మండలం అభివృద్ధికి కృషి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. శుక్రవారం మండలంలోని వల్లాపురంలో నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రూ.39 లక్షల వ్యయంతో నిర్మించిన గోదామును ప్రారంభించారు. కాగితరామచంద్రాపురంలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన రెండు అంగన్‌వాడీ పక్కా భవనాల నిర్మాణానికి శంకుస్థాపన, గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, సీసీ రోడ్లను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీఓ పద్మ, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ వి.సరిత, ఎంపీడీఓ ఎస్‌డీ.ఇమామ్, పంచాయతీ రాజ్ శాఖ ఏఈ లావణ్య, ఏపీఎం రామలక్ష్మి, నడిగూడెం, కాగితరామచంద్రాపురం సహకార సంఘాల చైర్మన్లు కొల్లు రామారావు, గోసుల రాజేష్, మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి, మాజీ జెడ్పీటీసీలు బాణాల కవిత, కిన్నెర నాగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, కార్యదర్శి వేపూరి సుధీర్, నాయకులు దున్నా శ్రీను, గడ్డం మల్లేష్, వల్లపురెడ్డి సురేందర్‌రెడ్డి, దేవబత్తిని రమేష్ ప్రసాద్, పాలడుగు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



నడిగూడెం : వల్లాపురంలో గోదామును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి



మోతె : వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

ఆలయాల నూతన కమిటీ ప్రమాణస్వీకారం

నడిగూడెం : మండలంలోని సిరిపురంలో గల శ్రీకోదండరామస్వామి ఆలయం, రంగనాయకస్వామి ఆలయం నూతన కార్యవర్గ సభ్యులు శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. అధ్యక్షుడు తాళ్లూరి రమేష్, సభ్యులు పి.రాంబాయమ్మ, వెంకన్న, శ్రీను, ఆర్.వెంకన్న, ఆలయాల ప్రధాన అర్చకుడు వేదాంతం చక్రధరాచార్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈఓ వెంకటాచలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొక్క భిక్షపతి, శెట్టి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పద్మావతికి వినతులు

నడిగూడెం : మండలంలోని సిరిపురం, కాగితరామచంద్రాపురం గ్రామాలకు శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే పద్మావతి వచ్చిన సందర్భంగా పలువురు సమస్యలతో కూడిన వినతిపత్రాలను ఆమెకు అందజేశారు. కాగితరామచంద్రాపురంలో రహదారికి ఇరువైపులా డ్రెయినేజీ నిర్మించాలని టీడీపీ మండల ఉపాధ్యక్షుడు ఎండీ.జహీర్, సిరిపురంలోని ప్రాథమిక పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందజేశారు.

హరికిషన్ మృతి పార్టీకి తీరని లోటు



హరికిషన్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

మునగాల : మండల కేంద్రానికి చెందిన సీపీఐ నాయకుడు చిల్లంచర్ల హరికిషన్ మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తెల సృజన అన్నారు. చిల్లంచర్ల హరికిషన్ అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని సీపీఐ నాయకులు సందర్శించి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం హరి అంతిమయాత్రలో పాల్గొన్నారు. హరి ఆత్మకు శాంతి కలగాలని ఆయన కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు అన్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎల్లావుల రాములు, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు మండల వెంకటేశ్వర్లు, కంబాల శ్రీను, గుండు వెంకటేశ్వర్లు, దేవరం మల్లేశ్వరి, మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

హరి మృతికి ఎమ్మెల్యే సంతాపం

సీపీఐ నాయకుడు, జర్నలిస్టు హరికిషన్ మృతి పట్ల కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతి సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆమె హరి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కాగా హరి మృతి పట్ల కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బుర్రి శ్రీరాములు, కాంగ్రెస్ మండల నాయకులు కొప్పుల జైపాల్‌రెడ్డి, నల్లపాటి శ్రీనివాస్, కాసర్ల కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్ తదితరులు నివాళులర్పించి సంతాపం ప్రకటించారు.

వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి



వేంకటేశ్వరస్వామి ఆలయ శంకుస్థాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

మోతె : ప్రజలందరిపై వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఉండాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మోతె మండలంలోని నర్సింహాపురం గ్రామంలో శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శీలం ఉమాసైదులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ



పడిపూజ నిర్వహిస్తున్న అయ్యప్ప మాలధారులు



వినాయకుడి వేషధారణలో భక్తుడు

మునగాల : మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ఆవరణలో శుక్రవారం రాత్రి శ్రీఅయ్యప్పస్వామి మహా పడిపూజను శ్రీహరిహరసుత అయ్యప్ప ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు నరపనేని రామారావు నేతృత్వంలో ఆలయ అర్చకుడు నరమనేని రామారావు తాంత్రి గురుస్వామి, అప్పారావు గురుస్వామి చేతుల మీదుగా ఈ కార్యక్రమం కొనసాగింది. మండల కేంద్రానికి చెందిన పెంటకొట్టు సురేష్, బొబ్బిలి సంజీవరెడ్డి గురుస్వాములు 18వ పడి సందర్భంగా ఈ మహాపడిపూజ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు గురుస్వాముల సహకారంతో అష్టాదశ కలశపూజలు నిర్వహించారు. కాగా, ఈ మహా పడిపూజకు వివిధ ప్రాంతాల నుంచి రెండు వేల మందికి పైగా అయ్యప్ప మాలధారులు తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. వందలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం చేశారు. ప్రముఖ గాయకుడు భరత్ బృందం భజన కార్యక్రమం నిర్వహించారు. భరత్ స్వామి పాడిన అయ్యప్ప పాటలకు భక్తులు పరవశించి నృత్యాలు చేశారు. అనంతరం మాలధారులకు, భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తడకమళ్ల శ్రీనివాసాచారి గురుస్వామి, అయ్యప్ప మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.



మఠంపల్లి : హనుమంతులగూడెంలో..

హనుమంతులగూడెంలో..

మఠంపల్లి : మండలంలోని హనుమంతులగూడెంలో అయ్యప్పస్వామి పడిపూజను గురువారం రాత్రి అనిల్‌రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి విగ్రహాన్ని ఊరేగించారు. పడిపూజలో భాగంగా అయ్యప్పస్వామికి పంచామృతాభిషేకం, ప్రత్యేక అర్చనలు, పూజలు చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు కరుణాకర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సైదిరెడ్డి, శేఖర్, నరసింహారావు, నాగిరెడ్డి, గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



మునగాల : కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



మోతె : రావిపహాడ్‌లో

మునగాల : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మునగాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎలక నరేందర్‌రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈదారావు, మండల ప్రధాన కార్యదర్శి పనస విజయ్, నాయకులు ఎండీ.రషీద్, భీంపంగు శంకర్, చింతకాయల నాగరాజు, శెట్టి గిరి, అక్కినేపల్లి రవి, మండవ శ్రీను, కె.లక్ష్మయ్య, అంజయ్య, వహీద్, జాన్, నరేష్, ఆనంద్, చిన్నా, శ్రీనివాస్, వీరభద్రం, గోపి తదితరులు పాల్గొన్నారు.

మోతె మండలంలో..

మోతె : మండల కేంద్రంతో పాటు హుస్సేన్‌బాద్, రావిపహాడ్ గ్రామంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, మధుసూదన్‌రెడ్డి, గుర్వారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాలభైరవస్వామి విగ్రహ ప్రతిష్ఠ



హోమం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి దంపతులు

మఠంపల్లి : మండలంలోని గుండ్లపల్లిలో గల శ్రీమహిషాసుర మర్దిని అమ్మవారి ఆలయంలో శుక్రవారం కాలభైరవస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యావతి, చింతలపాలెం మండల మాజీ జెడ్పీటీసీ చంద్రకళ, మాజీ ఎంపీటీసీ వెంకటరెడ్డి, వేద పండితులు, అర్చకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

అజాత శత్రువు.. పాల్వాయి రమేష్



సంతాప సభలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

నేరేడుచర్ల : పాల్వాయి రమేష్ అజాత శత్రువు అని, అన్ని వర్గాలతో స్నేహభావంతో ఉండేవారని టీడీపీ జాతీయ క్రమ శిక్షణ కమిటీ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు దివంగత పాల్వాయి రమేష్ సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రమేష్ అకాల మరణం తీరని లోటని అన్నారు. పాల్వాయి మృతిని పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ వృత్తికి మరింత వన్నె తేవాలి



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ సైదానాయక్

హుజూర్‌నగర్ : ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ ఉపాధ్యాయ వృత్తికి మరింత వన్నె తేవాలని ఎంఈఓ సైదానాయక్ అన్నారు. హుజూర్‌నగర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పి.దీనారాణి, ఆర్.వసంతరావు, ఆర్.నాగేశ్వరరావులకు శుక్రవారం పాఠశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించి సన్మానించారు. అదేవిధంగా పదోన్నతి పొంది ఆ పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు వై.సుజాత, డి.జనార్దన్‌రెడ్డి, సీహెచ్.రవీందర్‌రెడ్డి, జి.జగదీశ్వర్ రెడ్డి, కె.శ్రీనులకు స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం జయవాణిదేవి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీదేవి, ప్రసాద్, ప్రభాకర్‌రావు, శేషగిరి, ఆస్మా ముబిన్, అరుణ, శ్రీకాంత్, క్రాంతిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టపల్లిలో నిత్యకల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ ప్రహ్లాద యోగానంద శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణాన్ని అర్చకులు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో సుప్రభాతసేవ, నిత్యహోమం, మూలవిరాట్ స్వామికి పంచసూక్త విధానంగా పంచామృతాభిషేకం, ప్రత్యేక అర్చనలు చేశారు. నూతన పట్టు వస్త్రాలతో స్వామివారిని, అమ్మవార్లను అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవ సంవాదం రక్తికట్టించారు. విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రుత్విగ్వరణం, రక్షాబంధనం, మధుపర్క పూజ, మాంగల్యధారణతో కల్యాణతంతును నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను గరుడ వాహనంపై ఆలయ తిరుమాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు భక్తులు పాల్గొన్నారు.